ప్రజాశక్తి
గురువారం 21 డిసెంబర్ 2023
5
అనంతపురం

కొత్తపల్లిలో చిరుత సంచారం

భయాందోళనలో గ్రామస్తులు

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

మండల పరిధిలోని పసలూరు పంచాయతీ కొత్తపల్లి గ్రామ సమీపంలో చిరుత సంచరిస్తున్నట్లు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్తపల్లి గ్రామ సమీపంలోని అరటి, మొక్కజొన్న పంటల్లో ఇటీవల చిరుత సంచరించినట్లు రైతులు చెబుతున్నారు. ఇటీవల ఓ రైతు అరటి తోట వద్దకు వెళ్లాగా ఓ చిరుత తోటలోకి వెళ్లినట్లు చూశాడు. దీంతో భయంతో ఆయన అటుపక్కకు వెళ్లకుండా వచ్చేశాడు. గ్రామస్తులు ఈ విషయాన్ని పోలీసులు, అటవీశాఖ అధికారులకు తెలియజేశారు. అటవీశాఖ అధికారులు గ్రామంలో పర్యటించి చిరుతను బదించి తీసుకెళ్లాలని కొత్తపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

సమ్మెలో భాగంగా అనంతపురంలో అంగన్‌వాడీలకు మద్దతుగా ర్యాలీలో పాల్గొన్న చిన్నారులు, తల్లిదండ్రులు

అదే పోరు.. ఆగేదే లేదు..!

◆ 9వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

◆ భిక్షాటనతో నిరసన ◆ ముఖ్యమంత్రి స్పందించాలని నినాదాలు

సడలని సంకల్పంతో అంగన్‌వాడీల సమ్మె కొనసాగుతోంది. కనీస వేతనాలు, ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె బుధవారం 9వ రోజుకు చేరుకుంది. నిరసన ర్యాలీలు, భిక్షాటనలతో సమ్మెను కొనసాగిస్తున్నారు. సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం ఎన్ని విధాలుగా బెదిరింపులకు దిగుతున్నా బెదరకుండా ఆందోళనను నిర్వహిస్తున్నారు. ఇక అంగన్‌వాడీల సమ్మెను భగ్నం చేయడంలో భాగంగా బలవంతంగా అంగన్‌వాడీ కేంద్రాలను స్వాధీనం చేసుకుని వాటి నిర్వహణను సచివాలయ సిబ్బందికి ప్రభుత్వం అప్పగించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పలు గ్రామాల్లో సచివాలయ ఉద్యోగులు బలవంతంగా తాళాలు పగులగొట్టి కేంద్రాలను తెరిచారు. కేంద్రాలను అయితే తెరిచారు గానీ, వాటి నిర్వహణను పట్టించుకోవడం లేదు. ఇప్పటికే సచివాలయ పనిభారంతో సతమతం అవుతున్న తాము ఈ అంగన్‌వాడీ కేంద్రం అదనపు పనులు చేయలేమంటూ చేతులెత్తేస్తున్నారు. అంగన్‌వాడీల సమ్మెకు తల్లిదండ్రుల నుంచి పెద్దఎత్తున మద్దతు లభిస్తోంది.

గార్లదిన్నెలో భిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీలు

వార్తలు 6లో

మండుతున్న మిర్చి రైతు

◆ పంట కీలక దశలో నీటి ఎద్దడి

◆ రెండు రోజులుగా రైతుల ఆందోళన

◆ నీరు ఇవ్వండి అంటూ వేడుకోలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

పంటకు నీరివ్వాలని కోరుతూ అనంతపురం జిల్లా మిర్చి రైతులు గడిచిన రెండు రోజులుగా మండుతున్నారు. సాగునీరు అందివ్వాలంటూ రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేపడుతున్నారు. వీరికి విపక్షాలు పూర్తి స్థాయిలో మద్దతునిస్తున్నాయి. పంట కీలక దశలో ఆరుతడి ఇవ్వకపోతే దిగుబడులు తగ్గి తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటిలాగానే సాగునీరు జనవరి వరకు వస్తుందని భావించి రైతులు పంటలు సాగు చేశారు. ఈసారి సాగునీరు కాలువలకు ముందుగానే నిలిపేశారు. దీంతో పెట్టిన పంటలు ఎండిపోయే దశకు వస్తుండటంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రత్యామ్నాయం ద్వారానైనా నీటిని అందివ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

62,751 ఎకరాల్లో మిర్చి

అనంతపురం జిల్లాలో విడపనకల్లు, ఉరవకొండ, వజ్రకరూరు, పెద్దవడుగూరు మండలాల్లో ప్రధానంగా మిర్చి పంట సాగవుతుంది. ఇందులో గుంతకల్లు బ్రాంచ్ కెనాల్, హెచ్ఎల్ఎంసి, ఎంపిఆర్ నార్త్ కెనాల్ కింద ఈ పంటలు సాగవుతాయి. ఈ ప్రాంతాల్లో ఈ ఏడాది 62,751 ఎకరాల్లో మిర్చి పంట సాగైంది. ఒక్కో ఎకరానికి సగటున రూ.1.50 లక్షల వరకు ఖర్చు వస్తుంది. బాగా పంట వస్తే ఎకరానికి 12 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. పంట మొత్తం జనవరి ఆఖరు నాటికి కోతకు వస్తాయి. ఈ పరిస్థితుల్లో ఈ నెలా, జనవరి ఆఖరు వరకు మిర్చికి ఆరుతడి ఇవ్వాల్సి ఉంటుంది. కాని ఈ ఏడాది వర్షాలు సరిగా లేకపోవడంతో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు నవంబర్‌కే నీటి విడుదల ఆగిపోయింది. గుంతకల్లు సబ్ బ్రాంచ్ కెనాల్‌కు నీరు ఆగింది. ఇక హంద్రీనీవా ద్వారానైనా నీరొస్తుందనుకుంటే అదీ ఆగిపోయింది. రెండు వైపులా నీరు ఆగిపోవడంతో ఈ కాలువల కింద సాగైన మిర్చి రైతుకు ఇబ్బందులు తప్పడం లేదు.

కౌలు రైతులే అధికం

మిర్చి పంట సాగు చేసిన వారిలో అత్యధికంగా కౌలు రైతులే ఉన్నారు. వజ్రకరూరు మండల పరిధిలో ఒక ఎకరం పొలమున్న రైతు మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని మిర్చి పంటను సాగు చేశాడు. ఎకరానికి రూ.50 వేల వరకు ముందస్తు గుత్త చెల్లించి మరీ సాగు చేశాడు. పెట్టుబడులు కూడా భారీగానే వచ్చాయి. ఇప్పుడు సాగునీరు లేక పంట పోతే రైతు భారీగా నష్టపోనున్నాడు. ఇలాంటి రైతులు అనేక మంది ఉన్నారు. అందుకే రైతులు నీరిచ్చి పంటను కాపాడాలని కోరుతూ ఆందోళన బాట పట్టారు.

సమస్య పట్టనట్టు పాలకులు

సాగునీటి సమస్య ఉత్పన్నమవుతుందని ముందు నుంచే సూచనలు కనిపిస్తూనే ఉన్నాయి. అయితే ఇంత వరకు ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి సారించిన దాఖలాలు కనిపించడం లేదు. రోడ్డుపైకొచ్చి నిరసనలు వ్యక్తం చేస్తున్నా, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అత్యధికులు కౌలు రైతులే..

మిర్చి రైతుల్లో అత్యధిక మంది కౌలు రైతులే ఉన్నారు. ఎకరానికి రూ.50 వేలు ముందస్తుగా కౌలు చెల్లించాలి. తరువాత పెట్టుబడి అత్యధికంగా ఉంటుంది. ఒక్కో రైతు ఎకరానికి రెండు లక్షల రూపాయల వరకు ఫెట్టుబడి పెట్టారు. రైతులకు ప్రభుత్వం సాగునీరు అందివ్వకపోవడం వలన నష్టపోతున్నారు.వెంటనే సాగునీరిచ్చి రైతులను ఆదుకోవాలి.

బాల రంగయ్య.
ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి.

మూడు రోజుల క్రితం పంటలకు నీరివ్వాలని విడపనకల్లు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

ఔషధాలపై జీఎస్టీ తగదు

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్

అనంతపురంలో ర్యాలీ చేస్తున్న మెడికల్ రెప్స్ నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సామాన్యులకు అవసరం అయ్యే అత్యవసర, నిత్యావసర మందులపై జీఎస్టీ భారాలు మోపడం తగదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, మెడికల్ సేల్స్ రెప్రజెంటేటీవ్‌ల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ డిమాండ్ చేశారు. బుధవారం దేశావ్యాప్త సమ్మెలో భాగంగా మెడికల్ రెప్స్ యూనియన్ ఆధ్వర్యంలో నగరంలో సమ్మె చేపట్టి ర్యాలీ నిర్వహించారు. కృష్ణ కళామందిరం నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య రంగంలో మందులు ధరలు తగ్గించాలని, నకిలీ, నాసిరకం మందులు అరికట్టాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పునరుద్ధరించాలన్నారు. వ్యక్తిగత గోప్యతను ఆటంకపరుస్తున్న డిజిటల్ విధానాలను, ట్రాకింగ్‌ను ఆపాలన్నారు. మందులు, మందుల పరికరాలపై జిఎస్‌టిని తీసివేయాలన్నారు. వీరి మద్దతుగా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి, ఆటో యూనియన్ నాయకులు ఎన్టీఆర్ శీనా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శులు ముత్తుజ, వెంకటనారాయణ, సిపిఎం నగర న్యూ కమిటీ కార్యదర్శి ఆర్‌వి.నాయుడు, మెడికల్ సేల్స్ రెప్రజెంటేటీవ్స్ యూనియన్ నాయకులు విశ్వనాథ్, రాజమోహన్, జిల్లా కార్యదర్శి మంజునాథ్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఇస్సాక్, ఉపాధ్యక్షులు రామ సుబ్బారెడ్డి, ప్రసన్న, కోశాధికారి అమర్‌నాథ్, జనరల్ కౌన్సిల్ మెంబెర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ బుకింగ్ వేగవంతం చేయండి

జిల్లా వ్యవసాయ అధికారి యు.ఉమామహేశ్వరమ్మ

ప్రజాశక్తి-అనంతపురం

రబీ సీజన్‌లో రైతులు సాగుచేసిన పంటల ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని అనంత కృషి భవనంలో బుధవారం అనంతపురం వ్యవసాయ డివిజన్ ఎడిఎ ఎం.రవి అధ్యక్షతన డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆర్‌బికె సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉమామహేశ్వరమ్మ ఆర్‌బికె సిబ్బందికి రబీ ఈ క్రాప్ నమోదుపై అవగాహన, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్‌లోని అన్ని స్కీం పురోగతిపై మండలాల వారీగా ఆరా తీశారు. రబీ సీజన్‌లో ఆర్‌బికెల్లో రసాయనిక ఎరువుల స్టాకు, విక్రయాలు, పంట కోత ప్రయోగాలు, ఆర్‌బికె సిబ్బంది సాధించిన పురోగతి గురించి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న టెక్నికల్ వ్యవసాయ అధికారులు వెంకటకుమార్, రాకేష్‌నాయక్, బాలనాయక్, డివిజన్‌లోని మండల వ్యవసాయ అధికారులు సాయిలక్ష్మి, శ్యాంసుందర్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, సుచరిత, విజయకుమార్, సునీత, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెడిఎ ఉమామహేశ్వరమ్మ

లబ్ధిఆరులకు మెగా చెక్కును అందిస్తున్న కలెక్టర్, తదితరులు

విదేశీ విద్యాదీవెన సాయం అందజేత

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కలెక్టరేట్‌లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి జగనన్న విదేశీ విద్యాదీవెన పథకాన్ని నిర్వహించారు. కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, డిసిసిబి ఛైర్‌పర్సన్ లిఖిత, ఆర్టీసీ జోనల్ ఛైర్‌పర్సన్ మంజుల, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బు కొఠారి, డిటిడబ్ల్యూఒ అన్నాదొర, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి మహమ్మద్ రఫీ, ఆయా శాఖల అధికారులు, లబ్ధిదారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న విదేశీ విద్యాదీవెన కింద 5 మంది లబ్ధిదారులకు రూ.54,40,142లు ఆర్థిక లబ్ధిని చేకూర్చారు. ప్రభుత్వం వెనుకబడిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించడం ఎంతో గొప్ప విషయమన్నారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థినులను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, అందరూ బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం కింద 7 మంది లబ్ధిదారులకు రూ.7 లక్షల లబ్ధి చేకూరిందన్నారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం కింద అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం మొగా చెక్కును అందజేశారు.

హామీఇచ్చి మోసం చేస్తారా..?

◆ ప్రభుత్వ తీరుపై సమగ్రశిక్షా ఉద్యోగుల ఆగ్రహం ◆ సమ్మెలోకి వెళ్లి నిరసన

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోరుతూ 20వ తేదీ నుంచి విధులు బహిష్కరించి సమ్మెలోకి వెళ్లారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జిల్లా ఛైర్మన్ కె.విజయ్ అధ్యక్షతన నిర్వహించిన ధర్నాకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, సిపిఎం జిల్లా నాయకులు ఆర్‌వి.నాయుడు, యుటిఎఫ్ అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల ప్రధాన కార్యదర్శులు లింగమయ్య, జయచంద్రారెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు రమణయ్య, సిఐటియు నాయకులు ఏజి.రాజమోహన్, వెంకటనారాయణ, శ్రీనివాసరావు, రామాంజినేయులు, మెడికల్ రెప్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసరావు, ఎస్సీ ఎస్టీ ఎంఈవోల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తారా చంద్రనాయక్, గురుప్రసాద్, గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు రవీంద్ర నాయక్, ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి తదితరులు మద్దతుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎస్ఎస్ఎ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చాడన్నారు. నాలుగున్నర సంవత్సరాల వైసిపి పాలనలో ఎస్ఎస్ఎ ఉద్యోగుల వైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. కనీస వేతనాలు అమలు చేయాల్సింది పోయి ఇచ్చే అరకొర వేతనాలు కూడా సకాలంలో ఇవ్వకపోవడం దుర్మార్గంగా ఉందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, కార్మికులు, ఉద్యోగులు గుర్తుకు వస్తారని, అధికారంలోకి వచ్చాక వారిని విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. విద్యాశాఖ మంత్రికి కనీసం సమస్యలు తెలుసుకునే తీరిక కూడా లేకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి రెండు నెలలు మాత్రమే గడువు ఉందని, ఈలోగా ఎస్ఎస్ఎ పని చేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరనీ రెగ్యులరైజ్ చేయాలన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. హెచ్ఆర్ఎ, డీఏ అమలు చేసి, వేతనాలు పెంపుదల చేయాలన్నారు. ఎస్ఎస్ఎ ఉద్యోగుల యూనియన్‌కు యుటిఎఫ్ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎస్.జయచంద్రారెడ్డి రూ.5 వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎ కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ నాయకులు మనోహర్, అంజన్‌రాజు, మోహన్‌బాబు, రామాంజినేయులు, శంకర్‌రెడ్డి, రాంమ్మోహన్, అరుణ, విజయ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న సమగ్రశిక్షా ఉద్యోగులు

పేదల పాలిట సంజీవని ఆరోగ్యశ్రీ

స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనంత

ప్రజాశక్తి-అనంతపురం

డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం పేదల పాలిట సంజీవని అని ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి తెలిపారు. సిఎం జగన్ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. ఎమ్మెల్యే బుధవారం డిఎంహెచ్ఒ డాక్టర్ బి.దేవితో కలిసి నగరంలోని 2వ రోడ్డులో ఆరోగ్యశ్రీ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కొత్త ఫీచర్లతో కూడిన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ సిఎం జగన్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచారన్నారు. స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డు వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, వీటిని వైద్య సిబ్బంది, వలంటీర్లు ప్రతి ఒక్కరికీ తెలియజేయాలన్నారు. ఎపిలోని 2,309 ఆస్పత్రులే కాకుండా హైదరాబాద్‌లో 85 సూపర్ స్పెషాలిటీ, బెంగళూరులో 35 ఆస్పత్రులు, చెన్నైలో 16 ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం, నగర పాలక సంస్థ సెక్రటరీ సంగం శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ ఫయాజ్, వక్ఫ్ బోర్డు జిల్లా ఛైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, కార్పొరేటర్లు శాంతిసుధ, ఇసాక్, టివి చంద్రమోహన్‌రెడ్డి, శేఖర్‌బాబు, బాలాంజనేయులు, సైఫుల్లా బేగ్, సంపంగి రామాంజనే యులు, కో ఆప్షన్ సభ్యుడు లక్ష్మిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్లు వీరా రామకృష్ణారెడ్డి, చింతకుంట మధు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, నాయకులు మధుసూదన్, మదన్ మోహన్ రెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు కష్ణవేణి, వైసీపీ నేతలు దాదా ఖలందర్, తానిషా, రవీంద్రారెడ్డి, జావీద్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డులను అందిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ఎడిసిసి బ్యాంకులో తక్కువ వడ్డీకే రుణాలు

సింగిల్‌విండో ఛైర్మన్ బొమ్మన శ్రీరామ్‌రెడ్డి

ప్రజాశక్తి-శింగనమల

బ్యాంకుల్లో లోన్లు కలిగిన ప్రతి ఒక్కరూ కెసిసి కార్డు ఉపయోగించుకోవాలని, దాని వల్ల తక్కువ వడ్డీకి రుణ సౌకర్యం లభిస్తుందని సింగిల్‌విండో ఛైర్మన్ బొమ్మన శ్రీరామ్‌రెడ్డి సూచించారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో బుధవారం ఎడిసిసి బ్యాంకు గుత్తి రోడ్డు బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు సొసైటీ సిఇఒ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా బొమ్మ శ్రీరామ్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ అనిత హాజరై మాట్లాడారు. ప్రతి బ్యాంకు వినియోగదారునికి ఆర్థిక అక్షరాస్యత ఎంతో అవసరమని, మనం వినియోగించే ఆర్థిక కార్యకలాపాలపై ఎంతో ప్రభావం చూపుతుందన్నారు. బ్యాంకులో ఖాతా కలిగిన ప్రతి ఖాతాదారుడు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ పథకాలు చేయించుకోవాలని, తద్వారా భవిష్యత్తులో తమ కుటుంబానికి ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు శివశంకర్‌రెడ్డి, ఎన్‌వి.నారాయణణ, మల్లికార్జునరెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాలకృష్ణ, జగన్మోహన్‌రెడ్డి, సొసైటీ సిబ్బంది రామాంజనేయులు, రసూల్‌సాహెబ్, నారాయణస్వామి, కుళ్లాయిస్వామి, మసూద్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో టోర్నమెంట్లో చిన్నారుల ప్రతిభ

అభినందించిన కలెక్టర్ గౌతమి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్రస్థాయి తైక్వాండో టోర్నమెంట్‌లో గుత్తి ఆర్ఎస్‌కు చెందిన 13 మంది చిన్నారులు పథకాలు సాధించడం అభినందనీయమని కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. బుధవారం నాడు అనంతపురం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ వద్ద రాష్ట్రస్థాయి తైక్వాండో టోర్నమెంట్‌లో గోల్డ్ మెడల్ సాధించిన చిన్నారులు కలెక్టర్‌ని కలిశారు. ఈ సందర్భంగా ఆమె వారిని అభినందించారు. తైక్వాండో మాస్టర్ పిఆర్.వినీత్ మాట్లాడుతూ గుత్తి ఆర్ఎస్‌లోని పిఆర్.వినీత్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నుంచి 15 మంది చిన్నారులు ఈనెల 16, 17వ తేదీల్లో గుంటూరు జిల్లాలోని రేపల్లెలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో టోర్నమెంట్‌లో పాల్గొని అందులో 13 మంది చిన్నారులు గోల్డ్ మెడల్స్ సాధించారన్నారు. రాష్ట్రస్థాయి తైక్వాండో టోర్నమెంట్లో బి.శరణ్య, పి.మహాలక్ష్మి, బి.నవాజ్ అహ్మద్ షరీఫ్, కె.జితేంద్ర, వి.హర్షవర్ధన్, సి.వెన్నెల హాసిని, అగ్రహారం భావన, వి.లోకసాయి చరణ్, కె.మోక్షిత్, వి.సాత్విక శివాని, వి.ప్రణీత్ శివం, పీఆర్.లక్ష్మీనరసింహలు మెడల్స్ సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ చైర్మన్ ఉమర్ షరీఫ్, తైక్వాండో మాస్టర్ తండ్రి చిన్న రంగన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారులను అభినందిస్తున్న కలెక్టర్ గౌతమి

సడలని పోరు

ఆత్మకూరు : చెవిలో పూలుపెట్టుకొని ఒంటికాలిపై నిల్చొని నిరసన

అంగన్‌వాడీలపై మొండి వైఖరి వీడాలి
బెదిరింపులతో సమ్మెను విరమించలేరు
నిరసన ర్యాలీలో సిఐటియు నేతలు

గుంతకల్లు : భిక్షాటన చేస్తూ నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ఉరవకొండ : దీక్షా శిబిరం వద్దే వంటావార్పు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరి వీడి సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ డిమాండ్ చేశారు. న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె బుధవారం 9వ రోజుకు చేరుకుంది. అనంతపురం నగరంలో అంగన్‌వాడీలు, లబ్ధిదారులు, సిఐటియు నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. కృష్ణకళా మందిరం నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించారు. అంగన్‌వాడీ పిల్లలు, స్థానిక మహిళలు, వీరి సమ్మెకు మద్దతుగా హాజరై ర్యాలీ చేపట్టారు. 'జగన్ మామయ్య అంగన్‌వాడీల వేతనాలు పెంచండి' అంటూ పలకల్లో రాసుకుని చిన్నారులు ర్యాలీ చేశారు. కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శకుంతల అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో సిపిఎం నగర న్యూ కమిటీ కార్యదర్శి ఆర్‌వి.నాయుడు, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగమణి, నాగేంద్రకుమార్, నగర కార్యదర్శులు వెంకటనారాయణ, ముత్తుజా, రామాంజినేయులు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాల్సింది పోయి బెదిరింపులతో సమ్మె విరమించాలని చూడటం దుర్మార్గంగా ఉందన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, సచివాలయ ఉద్యోగులతో అంగన్‌వాడీ కేంద్రాలు ప్రారంభించి భయపెట్టాలని చూడటం సరికాదన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మాత్రమే అమలు చేయాలని అడుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శకుంతల, రమాదేవి, కోశాధికారి జమున, నాయకులు అరుణ, జయభారతి, ప్రభావతి, పద్మావతి, రుక్మిణి, శాహినా, భవాని తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి : అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలపై చేపట్టిన నిరవధిక సమ్మె 9వ రోజూ కూడాకొనసాగింది. నిరసన కార్యక్రమంలో భాగంగా వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. రోడ్డుపైనే మండుటెండలో భోజనం చేశారు. శిక్షణ డీఎస్పీ హేమంత్ కుమార్ శిబిరం వద్దకు చేరుకుని ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా వంటావార్పు కార్యక్రమం నిర్వహించుకోవాలని సూచించారు. బందోబస్తు ఏర్పాటు చేశారు. వీరి దీక్షా శిబిరాన్ని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు, సిపిఎం నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, సిఐటియు నాయకులు అంజి, పలు ప్రజాసంఘాల నాయకులు సందర్శించి సంఘీ భావం తెలిపారు. ఓబులు మాట్లాడుతూ 9 రోజులుగా అంగనవాడీ వర్కర్స్, హెల్పర్స్ రోడ్లెక్కి నిరవధిక నిరాహార దీక్షలు చేస్తూ, నిరసనలు చేపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు.

బుక్కరాయసముద్రం : అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా అనంతపురం–తాడిపత్రి రహదారిపైన ఆందోళన చేపట్టారు. వీరికి సిఐటియు జిల్లా అధ్యక్షురాలు శకుంతల, కార్యదర్శి రమాదేవి, సిపిఎం జిల్లా కార్యవర్గదర్శి సభ్యులు నల్లప్ప మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు, సిఐటియు మండల కార్యదర్శి నాగేంద్ర, సంజీవరెడ్డి, పుల్లయ్య, నెట్టికల్లు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

ఉరవకొండ : సమస్యలు పరిష్కరించేంత వరకూ పోరాటం ఆగదని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు విజయ, అరుణకాంతమ్మ పేర్కొన్నారు. అంగన్వాడీల ఆధ్వర్యంలో ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల్లో నిరసన కార్యక్రమాలు కొనసాగాయి. ఉరవకొండలో వంటావార్పు, వజ్రకరూరులో భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. వీరి దీక్షలకు సిపిఎం మండల కన్వీనర్లు మధుసూదన్, విరుపాక్షి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిద్ధార్థ, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, జ్ఞానమూర్తి, శీనప్ప, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చెన్నరాయుడు, హమాలీ సంఘం నాయకులు చిన్న ఆంజనేయులు, యానిమేటర్ల సంఘం నాయకులు సుధాకర్, రాజు, మద్దతు తెలిపారు. దీక్షల్లో ఆయా మండలాల అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు. కాగా అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లపై అసభ్యకరంగా వాట్సప్ గ్రూపులోల పోస్టులు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీఎస్పీ నర్సింగప్పకు ఫిర్యాదు చేశారు.

శింగనమల : అంగన్వాడీల సమ్మెకు సిపిఐ రైతు సంఘం సంపూర్ణ మద్దతు తెలిపింది. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాలెం నారాయణస్వామి, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి డి.చిన్నప్ప యాదవ్ దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. దీక్షల్లో ఎపి రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధుయాదవ్, ప్రాజెక్ట్ మండల అధ్యక్షురాలు రమణమ్మ, సెక్టార్ యూనియన్ లీడర్లు బి.రత్నమ్మ, ప్రమీలమ్మ, భారతి, నాగేశ్వరమ్మ, లక్ష్మీ, హరిప్రియ, ఓబుళమ్మ, రమాదేవి, శ్రీలక్ష్మి, మహాలక్ష్మి, సరస్వతి, కాంతమ్మ, రామాంజనమ్మ, కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు, వ్య.కా.సం మండల కార్యదర్శి మునిస్వామి, సిపిఐ నాయకులు వెంకటరెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి బయన్న, విజయ్, నాగరాజు రూప్లానాయక్, దుబ్బన్న, దైవత్వం పాల్గొన్నారు.

ఆత్మకూరు : అంగన్వాడీ సిబ్బంది చెవిలో పూలు పెట్టుకొని ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. జోలె పట్టి వాహనదారుల నుంచి భిక్షాటన చేపట్టారు. ముఖ్యఅతిథిగా ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు సావిత్రమ్మ, జిల్లా కమిటీ సభ్యురాలు కృష్ణవేణి మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు శివశంకర, ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి రామయ్య, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి రామాంజ నమ్మ, ఐద్వా మండల నాయకురాలు రాజేశ్వరమ్మ, మధ్యాహ్న భోజనం జిల్లా సహాయ కార్యదర్శి జయమ్మ, రైతు సంఘం మండల నాయకులు రాము, వెంకటమ్మ, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు విజయలక్ష్మి, శశికళ, నారాయణమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు

పామిడి : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో అంగన్వాడీలు చేపట్టిన దీక్షలు కొనసాగాయి. శిబిరాన్ని జిల్లా రైతు సంఘం సభ్యుడు అనిమిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్ సందర్శించి మద్దతు తెలిపారు. దీక్షలో అంగన్వాడీ వర్కర్స్ జయంతి, రామాంజనమ్మ, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : సమ్మెలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో కణేకల్లు, బొమ్మనహాల్ మండలాల అంగన్వాడీ సిబ్బంది దీక్షలో చేపట్టారు. అనంతరం జోలె పట్టి ప్రతి దుకాణానికి వెళ్లి భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్, బ్యాంకు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో సైతం భిక్షాటన చేపట్టారు. వీరి శిబిరాన్ని రామదాసు, పయ్యావుల అనిల్, బసప్ప, చౌడాశర్మ సందర్శించి సంఘీభాతం తెలిపారు.

డి.హీరేహాల్ : సమ్మెలో భాగంగా 9వ రోజు అంగన్వాడీ వర్కర్లు సిఐటియు నాయకులతో కలిసి భిక్షాటన చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వం మెడలు వంచైనా అంగన్వాడీ సమస్యలను పరిష్కరించుకుంటామన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ల యూనియన్ నాయకురాలు గోవిందమ్మ, అనురాధ, రూపా, లలిత, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు శివ, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ సిబ్బంది చేపట్టిన ధర్నాకు చిన్నారుల తల్లులు మద్దతు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ హరికుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామాంజనేయులు, కుళ్లాయప్ప, అంగన్వాడీ కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పుట్లూరు : అంగన్వాడీ టీచర్లు, ఆయాలు భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. యూనియన్ లీడర్లు, సిపిఎం నాయకులు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించేంత వరకూ వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తూనే ఉంటామ న్నారు. వీరి సమ్మెకు వ్య.కా.సం జిల్లా అధ్యక్షులు ఎస్.సూరి మద్దతు తెలిపారు. దీక్షలో అంగన్వాడీ యూనియన్ లీడర్ జయలలిత, శశికళ, అనంతలక్ష్మి, రమాదేవి, నాయకులు జి.వెంకటచౌదరి, టి.పెద్దయ్య, బి.భాస్కర్‌రెడ్డి, నాగభూషణ్, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : అంగన్వాడీలు ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జోలె పట్టుకుని పట్టణంలో భిక్షాటన చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారం చేసేంత వరకూ సమ్మె విరమించేది లేదన్నారు. వారి ఆందోళనకు సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కసాపురం రమేష్, సాకే నాగరాజు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గంగ, రేష్మా, నాయాకురాళ్లు నాగమణి, కుమారి, మేరీ, పార్వతి పాల్గొన్నారు.

గుత్తి : సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు ఒంటి కాలిపై నిల్చొని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేనిచో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీక్షలో సిఐటియు మండల అధ్యక్షుడు ఎం.మల్లేష్, సిపిఎం మండల కార్యదర్శి బి.రామకృష్ణ, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు కళ్యాణి, గంగ, శారద, నాగరత్న, పార్వతి, భావమ్మ పాల్గొన్నారు.

గార్లదిన్నె : అంగన్వాడీలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో భిక్షాటన చేపట్టి నిరసన తెలిపారు. సంఘం కార్యదర్శి ప్రమీల మాట్లాడుతూ సిఎం జగన్ ప్రతిపక్ష హోదాలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అరుణ, దేవి, లలిత పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : రాష్ట్రంలోని ఉద్యోగులకు సక్రమంగా వేతనాలే ఇవ్వలేనోడు మీ సమస్యలు ఎలా తీరుస్తాడనుకున్నా రమ్మా.. మీరు చేస్తున్నది సరైనది.. అయినా పాలకులు తీర్చలేరని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకరరెడ్డి అంగన్వాడీ కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక దీక్షలకు బుధవారం ఆయన సంఘీభావం ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ నాలుగున్నరేళ్లలో ఉద్యోగుల సమస్యలు ఎక్కడా తీర్చలేదన్నారు. మొక్కవోని విశ్వాసంతో మీరు చేస్తున్న సమ్మెకు నా మద్దతు ఉంటుందన్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

తాడిపత్రి : శిబిరంలో మాట్లాడుతున్న ఓబులు

పెద్దవడుగూరు : మద్దతు తెలుపుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

నార్పల : అంగన్వాడీల సమస్యలను తహశీల్దార్‌కు విన్నవిస్తున్న చిన్నారుల తల్లులు

సచివాలయం, ఆర్‌బికె భవనాలు ప్రారంభం

డి.హీరేహాల్ : మండల పరిధిలోని మురడి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాలను బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. ప్రతి సేవనూ గ్రామాల్లోనే అందించేలా చర్యలు చేపట్టిన ఎపిని దేశంలోని నంబర్–1 స్థానంలో నిలిపార న్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి హసినాబాను, ఎంపిపి పవిత్ర, స్వామి, వైసిపి మండల కన్వీనర్ వన్నూరుస్వామి, సర్పంచి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు తొండి వెంకటేష్, చంద్ర, మంజునాథ, కళ్యాణ్, సురేష్, నాగరాజు, హనుమంతరెడ్డి, రాళ్ల తిమ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాపు

ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

పెద్దపప్పూరు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పలువురికి ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పేదల బాధలు తెలిసిన సిఎం జగన్ ఆరోగ్యశ్రీ పరిమి తిని రూ. 25 లక్షలకు పెంచారన్నారు. ఈ నిర్ణయం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. అంతకుముందు మత్స్యకారుల అభివృద్ధి కోసం 3 లక్షల చేప పిల్లలను ఎమ్మెల్యే పెద్దారెడ్డి చాగల్లు ప్రాజెక్టులో వదిలారు. చేపలు పట్టే వారికి గుర్తింపు కార్డులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిడిఒ రామకృష్ణ, తహశీల్దార్ లక్ష్మీకాంత్‌నాయక్, మత్స్యశాఖ అధికారులు, ఎంపిపి రామిరెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, వేమనాథరెడ్డి, మండల కన్వీనర్ అమర్‌నాథ్ రెడ్డి, ఓబిరెడ్డి, సూర్యనారాయణ, గార్లదిన్నె సింగిల్‌విండో అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రిజర్వాయర్‌లో చేపపిల్లలు వదులుతున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

పాతకొత్తచెరువులో సమస్యలు పరిష్కరించాలి
ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

మండల పరిధిలోని పాతకొత్తచెరువు గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ డిమాండ్ చేశారు. 3వేల జనాభా కలిగిన గ్రామంలో 6 నెలల నుంచి వీధి దీపాలు వెలగడం లేదని, కార్మికులకు 18 నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో పారిశుధ్యం పడకేసిందన్నారు. వీటిపై పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి స్వచ్ఛ భారత్ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న అమర్, భార్య తేజశ్విని

ప్రీ క్రిస్మస్ వేడుకల్లో బిగ్ బాస్ షో రన్నర్ అమర్

ప్రజాశక్తి -అనంతపురం

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం నగర శివారులోని లెప్రసీ కాలనీలో ప్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కాలనీవాసులు, చిన్నారులతో నిర్వహించిన ఈ వేడుకల్లో బిగ్ బాస్–7 షో రన్నర్ అమర్ దీప్ చౌదరి పాల్గొని కేక్ కట్ చేశారు. అమర్ మాట్లాడుతూ మతం కంటే మానవత్వం ముఖ్య మని, తద్వారా మనిషి ఉన్నత స్థాయికి వెళ్తాడన్నారు. ఈ విషయాన్ని జీసస్, శ్రీసత్యసాయి బాబాతో పాటు పలువురు మహాత్ములు నిరుపించారన్నారు. అటువంటి సేవలు అందిస్తున్న సాయి ట్రస్టు అధ్యక్షుడు విజయసాయికుమార్ అభినందనీయులన్నారు. తాను పుట్టిన అనంతపురం జిల్లాకు తన వంతుగా సేవ చేస్తానన్నారు. అనంతరం సాయి ట్రస్ట్ ఏర్పాటుచేసిన దుప్పట్లను వృద్ధులకు పంపిణీ చేశారు. కుష్టు రోగులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్, అమరదీప్ భార్య తేజశ్విని, తల్లి, మిత్రులు, ట్రస్ట్ సిబ్బంది రాఘవేంద్ర, నారాయణనాయక్, యు ట్యూబర్ ప్రవీణ్, అమరనాథ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'కాపు' వింత వైఖరేంటి? : కాలవ

రాయదుర్గం : నియోజకవర్గంలో ఏర్పాటైన అక్రమ లేఅవుట్లపై సమగ్ర విచారణకు తాను చేసిన సవాల్‌ను స్వీకరించకుండా ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వింతవైఖరి ప్రదర్శిస్తున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. పలు లేఅవుట్లలో 'కాపు' అక్రమాలను నిరూపించడానికి తాను ఎప్పుడూ సిద్ధమేనని బుధవారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరుకు సంయుక్తంగా లేఖ రాద్దామని తాను చెబితే, మురడి ఆంజనేయస్వామి చెంత ప్రమాణం చేద్దామని మార్కెట్ యార్డు ఛైర్మన్ భోజరాజు నాయక్ ప్రకటించడం విచిత్రమన్నారు. దీనిపై టిడిపి ఎంపిటిసిలు మురడి గంగా ధర్, మొండి మల్లికార్జున స్పందించగా పోలీసులు అదుపులోకి తీసుకోవడం దుర్మార్గమన్నారు. తప్పుడు పనులు చేయనప్పుడు సమగ్ర విచారణకు ఎమ్మెల్యే కాపు ఎందుకు సిద్ధపడటం లేదని ప్రశ్నించారు. ఇకనైనా దొంగనాటకాలు కట్టిపెట్టి సమగ్ర విచారణకు సిద్ధపడాలని కాలవ డిమాండ్ చేశారు.

'కాలవ' అసత్య ప్రచారాలను నమ్మొద్దు : ఎమ్మెల్యే

రాయదుర్గం : అబద్ధాలు, అసత్య ప్రచారాలకు అలవాటు పడిన టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివా సులు తనపై చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాను పన్నులు చెల్లించిన డబ్బుతో బ్యాంకు ద్వారా చెల్లించి ప్లాట్లు కొని తన పేరుతోనే రిజిస్టర్ చేయించినట్లు తెలిపారు. అతడికి పూర్తిగా మతి భ్రమించిందని, ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఓటమి భయంతో వణికిపోతున్నాడన్నారు. కాలవ అంటే దోపిడీ, దోపిడీ అంటే కాలవ అనే విషయం ప్రజలకు పూర్తిగా అర్థమైందన్నారు. తనను ఎదుర్కోవడానికి చేతకాక పసలేని ఆరోపణలు చేయడం తగదన్నారు.

మున్సిపల్ కార్మికుల భారీ ర్యాలీ
ఎమ్మెల్యే 'అనంత'కు సమ్మె నోటీసు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు మున్సిపల్ కార్మికులు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి సమ్మె నోటీసు అందజేసేందుకు బుధవారం మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో నగరంలో భారీ ర్యాలీ చేపట్టారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ టవర్ క్లాక్, కోర్టు రోడ్డు మీదుగా ఎమ్మెల్యే ఇంటి వద్దకు చేరుకుని అక్కడే బైఠాయించారు. అనంతరం ఎమ్మెల్యేకి సమ్మె నోటీసు అందజేవారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం, సిపిఎస్ రద్దు, మలేరియా, కోవిడ్, గార్బేజ్ కార్మికులకు కనీస వేతనం రూ. 15వేలు, ఆప్కాస్ లో చేర్చాలని, తదితర సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియ న్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణ, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు ముత్తూజ, ఎన్టీఆర్ శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘం నాయకులు నల్లప్ప, మున్సిపల్ యూనియన్ నగర కార్యదర్శి సాకే తిరుమలేష్, ఇంజినీరింగ్ విభాగం నగర, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఓబుళపతి, మల్లికార్జున, పోతులయ్య, సంజీవరాయుడు, యూనియన్ నాయకులు ముత్తురాజు, మహిళా నాయకురాలు కాంతమ్మ, వరలక్ష్మి, కుమారి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం భారీ ర్యాలీ చేపట్టిన మున్సిపల్ కార్మికులు

దోపిడీ డ్రామా బట్టబయలు
బ్యాంకు నగదు చోరీ కేసును ఛేదించిన పోలీసులు..12 గంటల్లోనే డ్రామా గుట్టు రట్టు

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

అనంతపురం జిల్లా కేంద్రంలో బుధవారం నాడు సంచలనం రేపిన బ్యాంకు చోరీ కేసును పోలీసులు ఛేదించారు. 24 గంటలు గడవకనే నలుగురిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.46.55 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. వివరాలను ఎస్పీ అన్బురాజన్ బుధవారం నాడు స్థానిక పోలీసు కాన్ఫిరెన్స్ హాల్లో విలేకరులకు వెల్లడించారు. బుధవారం మధ్యాహ్నం నగరంలోని సిఎంఎస్ ఇన్ఫా సిస్టం లిమిటెడ్ కంపెనీలో కస్టోడియన్/ఏజెంట్‌గా పని చేస్తున్న పోతులరాజును నిర్బంధించి కళ్లలో కారం కొట్టి, కాళ్లుచేతులు కట్టేసి రూ.46,55,723 నగదును ఎత్తుకెళ్లారని కంపెనీ ప్రతినిధి శ్రీనివాసులు అనంతపురం వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులకు పోతురాజు పొంతనలేని సమాధానం చెప్పడంతో అనుమానం కలిగి ఆ కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. సాకే పోతులరాజు అనంతపురంలోని సిఎంఎస్ ఇన్ఫా సిస్టం లిమిటెడ్ కంపెనీలో మూడు సంవత్సరాల నుంచి కస్టోడియన్/ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. కంపెనీ కాంట్రాక్ట్ ప్రకారం అనంతపురం నగరంలోని పలు బ్యాంకింగ్, ఫైనాన్స్ కంపెనీల నుంచి వసూలు చేసిన నగదును వారి వద్ద నుంచి తీసుకుని సంబంధిత అకౌంట్ ఉన్న బ్యాంక్‌లలో జమచేసి వారికి రిసిప్ట్ ఇస్తుంటారు. దీంతో పాటు కరూర్ వైశ్యా బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, యాక్సిస్, ఐసిఐసిఐ, ఐడిబిఐ తదితర బ్యాంకుల నుంచి నగదును తీసుకుని ఆయా బ్యాంకుల ఎటిఎంల్లో క్యాష్ లోడింగ్ చేస్తుంటారు. ఈ క్రమంలో పోతులరాజు వద్ద పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలు గుర్తించిన అతని స్నేహితులు అయ్యావారిపల్లి ఖలీల్‌బాషా, సయ్యద్ జబీఉల్లాలు డబ్బులు కాజేసే కుట్రకు పతకం రచించారు. ఇదే విషయాన్ని పోతులరాజుతో మాట్లాడారు. పెద్దమొత్తంలో నగదు తెస్తున్నపుడు తమకు సమాచారం ఇవ్వాలని, ఆ సమయంలో తామొచ్చి కళ్లలో కారంపొడి చల్లి, మూతికి ప్లాస్టర్ వేసి నగదు దొంగతనం చేసి వెళ్లినట్లు చిత్రీకరిస్తామని ప్లాన్ వేశారు. ఈ క్రమంలో పోతులరాజు కంపెనీ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం సుభాష్ రోడ్‌లో ఉన్న ఎల్‌ఐసి ఆఫీసు వద్దకు వెళ్లి రూ.46,55,723 నగదు తీసుకుని ఎల్‌ఐసి అకౌంట్‌లో జమచేయడానికి ఐడిబిఐ బ్యాంక్‌కు బయల్దేరారు. ముందుకుగా వేసుకున్న పథకం మేరకు ఈ సమాచారాన్ని తన స్నేహితులైన ఖలీల్‌బాషా, సయ్యద్‌జబీఉల్లాలకు సమాచారం ఇచ్చాడు. ముందుగా మొత్తం నగదులో నుంచి రూ.23 లక్షలను బోయగేరికి వెళ్లి తన స్నేహితుడు బొల్లమ్ వెంకటరామారావుకు అప్పగించాడు. అందులో రూ.3లక్షలు ఫ్రీగా తీసుకుని తర్వాత తనకు రూ.20లక్షలు వెనక్కి ఇస్తేచాలని ఒప్పందం చేసుకున్నాడు. అనంతరం పథకంలో భాగంగా ఖలీల్ బాషా, సయ్యద్ జబీఉల్లా ఇద్దరు ఐడిబిఐ బ్యాంక్ వద్దకు వెళ్లారు. బ్యాంకు మూడవ అంతస్తు నిర్మాణంలో ఉండటంతో పోతులరాజును అక్కడికి తీసికెళ్లి కళ్ళలో కారంపొడి చల్లారు. మూతికి ప్లాస్టర్ వేసి, చేతులు కట్టేసి అతని దగ్గర ఉన్న మిగతా రూ.23లక్షల నగదును తీసుకుని పరారయ్యారు. ఆ తర్వాత తనను బంధించి కళ్లలో కారం చల్లి, కాళ్లు చేతులు కట్టేసి ప్లాస్టర్ వేసి తను వద్దనున్న డబ్బును దొంగలు ఎత్తుకెళ్లారని వీడియో కాల్ ద్వారా పోతులరాజు నాటకం ఆడాడు. వివరాలు సేకరించే నిమిత్తం పోలీసులు పోతులరాజును ప్రశ్నించగా పొంతనలేని సమాధానం ఇచ్చాడు. దీంతో అనుమానం వచ్చిన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. తానే నాటకం ఆడి నగదును ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నాడు. దీంతో మిగిలిని ఇద్దరున ఇందితులను అరెస్టు చేసి, వారి నుంచి ఎత్తుకెళ్లిన సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. ఘటన జరిగిన 12 గంటల్లోనే ఛేదించిన అనంతపురం అర్బన్ డీఎస్పీ జి.ప్రసాద రెడ్డి, ఒకటవ పోలీసు స్టేషన్ ఇన్స్‌పెక్టర్ వి.రెడ్డప్ప, సిసిఎస్ సిఐ జిటి.నాయుడు, ఎస్ఐ సుధాకర్ యాదవ్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

దోపిడీకి గురైన సొమ్మును చూపుతున్న ఎస్పీ అన్బురాజన్

అంతర్‌రాష్ట్ర దొంగ అరెస్టు

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

ఐదు రాష్ట్రాల్లో సుమారు 80కి పైగా దొంగతనం, దోపిడీ కేసులు ఉన్న అంతర్ రాష్ట్ర దొంగను అనంత పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి రూ.15 లక్షల విలువజేసే 23 తులాల బంగారు, 2 కిలోల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్పీ కేకేఎన్.అన్బురాజన్ బుధవారం విలేకరులకు వెల్లడించారు. మహారాష్ట్ర రాష్ట్రం సోలాపూర్ జిల్లా పండరీపురం నౌరంగిఆశ్రమంకు చెందిన అశోక్‌కులకర్ణి రాత్రి పూట తాళం వేసిన ఇళ్లలో తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతుండేవాడు. అనంతపురం, గుంతకల్లు, ఆలూరు తదితర ప్రాంతాల్లో చోరీలు చేశాడు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, మహారాష్ట్ర, కర్నాటక, గుజరాత్ రాష్ట్రాల్లో సుమారు 80కి పైగా దొంగతనాల కేసులు ఇతనిపై ఉన్నాయి. కర్నాటకలోని మూడు కేసుల్లో శిక్షలు కూడా అనుభవించాడు. ఇతనిపై వారంట్లు పెండింగులో ఉన్నాయి. ఇటీవలే జైలు నుంచి బయటికొచ్చి మళ్లీ పాత పంథా కొనసాగించాడు. ఈక్రమంలోనే అనంతపురం, గుంతకల్లు, ఆలూరుల లో చోరీలు చేశాడు. ఇతనిపై నిఘా ఉంచడంతో పక్కాగా అందని సమాచారం మేరకు అనంతపురం డీఎస్పీ ప్రసాదరెడ్డి పర్యవేక్షణలో మూడవ పట్టణ సిఐ కె.ధరణి కిషోర్, సిసిఎస్ సిఐ జిటి.నాయుడు, గుంతకల్లు వన్‌టౌన్ సిఐ రామసుబ్బయ్య, ఎస్‌ఐలు గోపాలుడు, నాగరాజుల ఆధ్వర్యంలో హెడ్‌కానిస్టేబుళ్లు శ్రీధర్, శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు ఫరూక్, రంజిత్, బాలకష్ణ, దాస్‌లు బందంగా ఏర్పడి అనంతపురం నగరంలోని రైల్వే స్టేషన్ వద్ద గురువారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఐదు రాష్ట్రాల్లో దొంగతనాలకు పాల్పడిన ఈయన్ను అరెస్టు చేయడంలో ప్రతిభ చూపిన పోలీసు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

స్టార్ జువెలరీ మార్ట్

నమ్మకానికి మారుపేరు 'స్టార్ జ్యువెల్లరీ'

సంస్థ అధినేత శివప్రసాద్

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని గాంధీ బజార్‌లో ఉన్న స్టార్ జువెలరీ మార్ట్‌ను స్థాపించి 73 సంవత్సరాలైన సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధినేత శివప్రసాద్ తెలిపారు. నగరంలో బుధవారం ఆయన మాట్లాడుతూ తరతరాలుగా ప్రజలకు నాణ్యత, నమ్మకంతో బంగారు ఆభరణాలు అందిస్తూ నమ్మకానికి మారుపేరుగా స్టార్ జువెలరీ మార్ట్ వేదిక అయిందని తెలిపారు. నాణ్యతకు ప్రాధాన్యతను ఇస్తున్నందుకు ప్రజల నుంచి ఎంతో ఆదరణ లభిస్తుందన్నారు. వారు అందిస్తున్న ఆదరణతో 73 వసంతాల వార్షికోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు.

IN THE COURT OF THE PRL.JUNIOR CIVIL JUDGE, ANANTAPURAMU.
O.S. No. 512/2021.

Between:
C.Hanumantha Reddy ...Plaintiff
V/S
B.Thirupal Reddy ...Defendant

SUMMONS TO DEFENDANT

To,
Bondala Thirupal Reddy, S/o B.Sankar Reddy, aged about 37 years, R/o Jangalapalli Village, Ananthapuramu Rural, Mandal & District.

పై నెంబరు దావాలోని ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు 10/01/2024 వ తేదికి వాయిదా వేసినారు. కావున ఆ దినం ఉదయం 10:30 గంIIలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కాని యెడల పై కేసు మీ పరోక్షమునందు తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

J.CHITTARANJAN,
ADVOCATE, ANANTHAPURAMU.
Cell:9440222366

IN THE COURT OF THE PRL.JUNIOR CIVIL JUDGE, ANANTAPURAMU.
I.A. No. 519/2021 in O.S. No. 512/2021.

Between:
C.Hanumantha Reddy ...Petitioner/Plantiff
V/S
B.Thirupal Reddy ...Respondant/Defendant

NOTICE TO RESPONDANT/DEFENDANT

To,
Bondala Thirupal Reddy, S/o B.Sankar Reddy, aged about 37 years, R/o Jangalapalli Village, Ananthapuramu Rural, Mandal & District.

పై నెంబరు దావాలోని ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు 10/01/2024 వ తేదికి వాయిదా వేసినారు. కావున ఆ దినం ఉదయం 10:30 గంIIలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కాని యెడల పై కేసు మీ పరోక్షమునందు తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

J.CHITTARANJAN,
ADVOCATE, ANANTHAPURAMU.
Cell:9440222366

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా మా కక్షీదారుడయిన బి.భుజంగరావు తండ్రి: బి.వి.నాయుడు, అరవింద నగర్, అనంతపురం టౌన్ అనువారు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని అగ్రిమెంటు ద్వారా కొనుగోలు చేసుకున్నారు. మరియు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని ఏదైన బ్యాంకులో వుంచి ఋణమును పొందవలెనని అనుకొన్నారు. అయితే బి.భుజంగరావు అనువారు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు పత్రము డాక్యుమెంటు నెం:6460/1974 తేది:19/12/1974 హెచ్.శ్రీనివాస మూర్తి తండ్రి: హెచ్.రామారావు గారి పేరుతో ఉన్న ఒరిజినల్ పత్రము అనంతపురం టౌన్ కోర్టు రోడ్డు జిరాక్స్ సెంటర్ దగ్గర పోగొట్టుకున్నానని సదరి విషయును అనంతపురం 2వ పోలీసు స్టేషను నందు ఫిర్యాదు చేసి వారి నుంచి ఒక సర్టిఫికెట్ పొంది వున్నానని కావున ప్రస్తుతం తన వద్ద ఒరిజినల్ లింకు పత్రము యొక్క నకలు మాత్రమే వున్నవని తెలిపియున్నారు. కావున ఎవరైన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి ఎలాంటి విక్రయములు తకరార్లు కానీ ఆయకాలు కానీ వున్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోపల నాకు తెలుపుకోరుచున్నాను. పై తెలిపిన బి.భజంగరావు గారు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి ఒరిజినల్ నకలు పత్రమును ఏదైన బ్యాంకు నందు డిపాజిట్ చేసి ఋణమును పొందుదురని తెల్పడమైనది.

షెడ్యూలు

అనంతపురం రిIIడిIIఅనంతపురం సబ్IIడిIIకి చేరిన పాపంపేట గ్రామం నారాయణపురం పంచాయితీ ఏరియాలోని ఆస్తి వివరం...

బాబు వివరం	సర్వే నెం:	విస్తీర్ణం
సర్కారు ఖుష్కి	8–1	ఎ.సి:17.10
సర్కారు ఖుష్కి	8–2	ఎ.సి:3.02
సర్కారు ఖుష్కి	9–1	ఎ.సి:1.58

మొత్తం విస్తీర్ణం పైకి:ఎ.సి:0.05 సెంట్లు, ప్లాటు నెం:34, చెక్కుబంది:తూర్పు:రోడ్డు, దక్షిణం:ప్లాటు నెం:33, పడమర:ప్లాటు నెం:39, ఉత్తరం:ప్లాటు నెం:35, కొలతలు:తూర్పు–పడమర:66 అII ఉత్తరం–దక్షిణం:33 అII

ఎ.సురేష్ కుమార్ అడ్వకేటు,
అనంతపురం, సెల్:9440204098

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా మా కక్షీదారుడయిన మారన్న తండ్రి: టి.లక్ష్మినారాయణ, నివాసం డోర్.నెం:227/229, కెన్‌దట్టి గ్రామం మరియు మండలం, కోలార్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం అనువారు తనకు హక్కు అనుభవం గల ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంటు నెం:7276/1986 టి.లక్ష్మినారాయణ గార్ల పేరుతో ఉన్న ఒరిజినల్ పత్రము మహాలక్ష్మి లేఅవుట్ మెట్రో స్టేషన్, బెంగుళూరు దగ్గర పోగొట్టుకొన్నానని ఈ విషయం కోలార్ పోలీసు స్టేషను నందు ఫిర్యాదు చేసి వారి నుంచి ఒక సర్టిఫికెట్ పొంది వున్నానని, కావున ప్రస్తుతం తన వద్ద ఒరిజినల్ లింకు పత్రము యొక్క నకలు మాత్రమే వున్నవని తెలిపియున్నారు. కావున ఎవరైన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి గారి సదరి పత్రం గురించి గాని తకరార్లు వున్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోపల నాకు తెలుపుకోరుచున్నాను.

షెడ్యూలు

అనంతపురం రిIIడిIIమరియు యస్.ఆర్.డికు చెందిన అనంతపురం రూరల్ ఏరియాలోని ఆస్తి వివరం...

బాబు వివరం:సర్కారు ఖుష్కి, **సర్వే నెం:357,** ఎ.సి: 0.04, ప్లాటు నెం:25, చెక్కుబంది:తూర్పు:ప్లాటు నెం:26, దక్షిణం:30 అIIరోడ్డు, పడమర:ప్లాటు నెం:24, ఉత్తరం:ప్లాటు నెం:12,

వి.రాజశేఖర్ అడ్వకేటు,
అనంతపురం, సెల్:9949991159

శ్రీనివాసులు మృతదేహంపై జాతీయ పతాకం కప్పి నివాళులర్పిస్తున్న మాజీ సైనికులు

మాజీ సైనికుడు మృతికి పలువురి సంతాపం

ప్రజాశక్తి-అనంతపురం

అనారోగ్యంతో నగరంలోని కిమ్స్ సవీరా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మాజీ సైనికుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు వి.శ్రీనివాసులు(75) బుధవారం తెల్లవారుజామున మృతిచెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సైన్యంలో 17 ఏళ్ల సేవలందించి 1984లో రిటైర్డ్ అయ్యారు. 1971 భారత్-పాకిస్తాన్ యుద్ధంలో పాల్గొన్నారు. ఆంధ్ర బ్యాంక్‌లో క్లర్క్‌గా చేరి ఆఫీసర్‌గా రిటైర్డ్ అయ్యారు. 2015 నుంచి సంఘంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ కార్యవర్గ సభ్యునిగా సేవలందించారు. ఆయన భౌతిక దేహానికి మాజీ సైనికులు జెండా కప్పి సైనిక లాంఛనాలతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు వికె.రంగారెడ్డి, అధ్యక్షులు కెప్టెన్ శేకన్న, ప్రధాన కార్యదర్శి కెప్టెన్ ఉమామహేశ్వరరావు, కోశాధికారి తిమ్మారెడ్డి, అబ్దుల్‌ఖాదర్, రంగారెడ్డి, ఖాజామొయిద్దీన్, బషీర్‌అహ్మద్, బి.నాగరాజు, సిద్ధన్న, బిఎ.హుస్సేన్, ప్రసాద్, మణికుమార్, వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సంగీత విభావరి

అనంతపురం : ఎపి ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఘజల్ ఖవ్వాలి(సంగీత విభావరి) ఆకట్టుకుంది. గాయకులు వివిధ పాటలు ఆలపించారు. యువత కేరింతలతో సందడి చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, నగర మేయర్ వసీం, ఎపి ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నదీమ్ అహ్మద్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కౌశల్ క్విజ్‌కు బొమ్మనహాల్ విద్యార్థిని

బొమ్మనహాల్ : స్థానిక జడ్పి హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న వి.అనసూయ కౌశల్ క్విజ్‌కు ఎంపికైందని హెచ్‌ఎం రాజ్‌కుమార్ బుధవారం తెలిపారు. అనసూయను హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

విద్యార్థిని అనసూయను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మూడంచల విధానంలో దరఖాస్తుల పరిశీలన : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం సాయంత్రం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం - 2024లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ ఎం.గౌతమి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం - 2024లో భాగంగా 09-12-2023 వరకు వచ్చిన ప్రతి క్లెయిమ్‌ను పరిష్కరిస్తామన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి వచ్చిన క్లెయిమ్‌లు కంటినేషన్ అప్డేషన్లో పరిష్కరింపబడతాయన్నారు. వీలైనంత మేరకు ఈనెల 26వ తేదీలోపు క్లెయిమ్‌లు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తామన్నారు. అన్ని కార్యక్రమాలను నిర్దేశిత సమయంలోనే పూర్తి చేస్తామన్నారు. ఇతర జిల్లాలతో పోల్చుకుంటే అనంతపురం జిల్లాలో క్లెయిమ్స్, అభ్యంతరాలు అధికంగా వచ్చాయి కాబట్టి డిస్పోజల్స్ పారదర్శకంగా చేపడుతున్నామన్నారు. దరఖాస్తులను మూడంచల విధానంలో పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఫామ్-7 దరఖాస్తులకు సంబంధించి పారదర్శకంగా విచారణ చేస్తున్నామన్నారు. ఈ విచారణకు బూత్ లెవెల్ ఏజెంట్లు హాజరు కావాలని బిఎల్‌ఓలు తెలియజేయాలని సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఫొటో గుర్తింపుకార్డును నమోదైన ప్రతి ఓటరుకు పోస్టల్ ద్వారా ఇస్తామన్నారు. 19,209 ఎపిక్ కార్డులు జిల్లాకు చేరాయన్నారు. వాటిని ప్రతి ఓటర్‌కి స్పీడ్ పోస్ట్ ద్వారా పంపించామన్నారు. పోస్టల్ లో ఓటర్ కార్డు రాలేదని ఓటరు జాబితాలో ఉన్నవారు తిరిగి ఓటు హక్కును నమోదు చేసుకోరాదని, దీనివల్ల ఎక్కువ క్లెయిమ్స్ తిరస్కరింపబడతాయని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ గాయత్రి దేవి, వైఎస్ఆర్సీపీ ప్రతినిధి కేవీ.రమణ, టిడిపి ప్రతినిధులు చెరుకుతోట పవన్ కుమార్, గోపాల్‌గౌడ్, కాంగ్రెస్ ప్రతినిధి ఎంఎండి.ఇమామ్, బిజెపి ప్రతినిధి శ్యాంసుందర్, సిపిఐఎం బాలరంగయ్య, రామాంజనేయులు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ భాస్కర్, డిప్యూటీ తహశీల్దార్ కనకరాజు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమి

'ఆడుదాం ఆంధ్ర' రిజిస్ట్రేషన్లను వేగవంతం చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమం నిర్వహణపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఎం.గౌతమి, డీఎస్డీవో నరసింహారెడ్డి, డీపీఓ ప్రభాకర్ రావు, డీఎల్డిఓ ఓబులమ్మ, సిఐ చౌదరి, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం కింద రిజిస్ట్రేషన్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. ఈనెల 26వ తేదీన పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. క్రీడా నైపుణ్యం కలిగిన యువతను గుర్తించాలని, ప్రతి ఒక్కరికి ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్లలో పురోగతి చేసుకోవాలన్నారు. మహిళా క్రీడాకారుల ఎన్రోల్మెంట్ చేపట్టాలన్నారు. సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో మాట్లాడి రిజిస్ట్రేషన్‌లను చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.

మోడల్ పేపర్స్, పరీక్షల సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-అనంతపురం

యుటిఎఫ్, ఎపిటిఎఫ్, ఆత్మీయ ట్రస్ట్-ధర్మవరం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం బుక్కరాయ సముద్రం జడ్పి హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్స్ బుక్స్, అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. హెచ్‌ఎం కెఎస్.వసుంధర అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఇఒలు గురుప్రసాద్, లింగానాయక్, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్య క్షులు ఎస్‌వివి. రమణ య్య, ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.రవీంద్ర, యుటిఎఫ్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు, ఆత్మీ య ట్రస్ట్ ఛైర్మన్ శెట్టిపి జయచంద్రారెడ్డి హాజరయ్యారు. ఎంఇఒలు మాట్లాడుతూ విద్యార్థులు వీటిని సద్వినియో గం చేసుకొని, పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అనంతరం శెట్టిపి జయచంద్రారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లింగమయ్య, శ్రీనివాసరెడ్డి, దేవేంద్రమ్మ, బి.మహమ్మద్ గౌస్, సి.పవన్‌కుమార్, ఉపాధ్యాయులు దివాకర్‌రెడ్డి, గౌడ్,

విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్స్ అందజేసిన యుటిఎఫ్, ఎపిటిఎఫ్ నాయకులు

విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు

బెళుగుప్ప : జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో ఎంఇఒ, హెచ్‌ఎం ఆధ్వర్యంలో వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. వ్యాసరచన పోటీల్లో 9వ తరగతి విద్యార్థి ఈశ్వరి, మధుశ్రీ, క్విజ్‌లో రంజిత్‌కుమార్, తేజ, వక్తృత్వ పోటీల్లో నరసాపురం విద్యార్థి వరుణ్ ప్రథమ స్థానంలో నిలిచారు. విజేతలను ఎంఇఒ-1 మల్లారెడ్డి, ఎంఇఒ-2 హరికృష్ణ, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం మహమ్మద్‌రఫీ అభినందించారు. వీరు ఈ నెల 21వ తేదీ అనంతపురంలో జరిగే జిల్లా స్థాయి పోటీల కు ఎంపికయ్యారున్నారు. కార్యక్రమంలో సోషల్ ఉపాధ్యాయులు ఇమామ్‌సాబ్, కొండారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐచర్ వాహనంలో చెలరేగిన మంటలు

ఐచర్ వాహనం అగ్నికి ఆహుతి

బొమ్మనహాల్ : మండల పరిధిలోని శ్రీనివాస్ క్యాంపు సమీపంలో బుధవారం ఓ ఐచర్ వాహనం అగ్నికి ఆహుతైంది. బళ్లారి నుంచి ఉద్దేహాల్ వెళ్తున్న ఈచర్ వాహనం నుంచి ఒక్కసారిగా మంటలు ఎగిసిపడడంతో డ్రైవర్ వాహనాన్ని ప్రధాన రహదారిపైనే ఆపేశాడు. ఇది గమనించిన చుట్టుపక్కల పొలాల్లోని రైతులు అక్కడికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేసినా అదుపు కాలేదు. కాగా ఈ ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎస్ఐ ఆంజనేయులును వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

డాక్టర్ కళ్యాణ్‌కుమార్ దంపతులను సన్మానిస్తున్న నాయకులు

బాధ్యతలు చేపట్టిన డాక్టర్ తేజశ్విని

పెద్దపప్పూరు : స్థానిక పిహెచ్‌సిలో బుధవారం డాక్టర్ తేజశ్విని బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న డాక్టర్ కళ్యాణ్‌కుమార్ ఉన్నత చదువులకు వెళ్తున్న సందర్భంగా డాక్టర్ తేజస్విని‌ని నియమించారు. ఆమెకు పిహెచ్‌సి సిబ్బంది అభినందనలు తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చుకున్న డాక్టర్ కళ్యాణ్ కుమార్‌ను ఎంపిపి జి.రామిరెడ్డి, జడ్పిటిసి రమాదేవి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ కుమార్ భార్య లావణ్య, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ తేజశ్విని, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు అమర్నాథ్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

డాక్టర్ తేజశ్విని

దళితుల స్థలాల కబ్జాపై చర్యలు తీసుకోవాలి

అనంతపురం కలెక్టరేట్ : కురుకుంట సర్వే నెంబర్ 41-1, 41-3, 41-3 లో గల దళితుల ఇళ్ల స్థలాలను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కమిటీ చైర్మన్ బిసిఆర్.దాస్ డిమాండ్ చేశారు. దళితులకు ఇచ్చిన ఇళ్ల పట్టాల స్థలంలో ఎమ్మార్పిఎస్ నాయకులు దీక్ష చేపట్టారు. ఎమ్మార్పిఎస్ రాష్ట్ర చైర్మన్ బిసిఆర్.దాస్, తదితరులు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం రూరల్ మండల తహశీల్దార్ విజయలక్ష్మి శిబిరం వద్దకు వెళ్లి మాట్లాడారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. కోర్టు ఉత్తర్వులను అమలు చేస్తామని హామి ఇచ్చారు.

23న జాతీయ రైతు దినోత్సవం

ఉరవకొండ : ఈ నెల 23వ తేదీ జైకిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ రైతు దినోత్సవం పోస్టర్లను బుదవారం ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఆవిష్కరించారు. స్థానిక వీరశైవ కళ్యాణ మండపంలో బుధవారం రైతులను ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ కిమ్స్ సవీరా, ఎల్వీ ప్రసాద్ కంటి వైద్య ఆస్పత్రి, డాక్టర్ హర్షవర్ధన్ డెంటల్ సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

భోగేశ్వర, చెన్నకేశవస్వామి ఆలయ హుండీ లెక్కింపు

పామిడి : పట్టణంలో వెలసిన స్వయంభు భోగేశ్వరస్వామి, చెన్నకేశవస్వామి ఆలయాల్లోని హుండీలను బుధవారం ఆలయ కార్యనిర్వాణ అధికారి కృష్ణయ్య ఆధ్వర్యంలో తెరిచి లెక్కించారు. గత 10 నెలలకు గానూ రూ. 1,86,922, నగదు వచ్చినట్లు తెలిపారు. లెక్కింపు కార్యక్రమాన్ని ఉరవకొండ తనిఖీ అధికారి కె.రాణి పర్యవేక్షించారు. కార్యక్రమంలో కమిటీ ఛైర్మన్ ఎన్.మురళీధర్, మెంబర్లు వడ్డే వెంకటరాముడు, ఎం.యంగమ్మ, కె.నారాయణ మూర్తి, అర్చకులు డి.రామేశ్వరశర్మ, డి.చంద్రమౌళి, భక్తులు పాల్గొన్నారు.

కడపలో సమన్యాయ సభ

గుత్తి : కడప నగరంలో జనవరి 20వ తేదీ ఎపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమన్యాయ సభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు అంజన్‌ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం అనంతపురం నగరంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో సభ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చిరంజీవి, సాకే ఓబులేసు, సుదర్శన్, నాయకులు హనుమంతు, అజయ్‌బాబు, అడవిరాముడు, లాలెప్ప, శివ పాల్గొన్నారు.

యువగళం సభకు జిల్లా టిడిపి నేతలు

అనంతపురం కలెక్టరేట్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విజయనగరం జిల్లాలో చేపట్టిన యువగళం ముగింపు సభకు అనంతపురం జిల్లా టిడిపి నేతలు హాజరయ్యారు. టిడిపి సీనియర్ నాయకులు బాంబే డెయింగ్ నాగన్న, మాజీ కార్పొరేటర్‌లు సరిపూటి రమణ, పరిమిరాజారావు, నటేష్ చౌదరి, తెలుగు మహిళలు తేజశ్వని, విజయశ్రీరెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

యువగళం ముగింపు సభకు హాజరైన అనంత టిడిపి నాయకులు